# NSS Volunteers rendered their services in Elections – 2019 in and around Vijayawada

## 10th & 11th April, 2019

The NSS Volunteers of KBN College rendered their volunteer service at the General Elections – 2019 on 10th & 11th April, 2019 at various polling stations. They maintained the Q lines and served the voters in distributing water. They also helped the old age and physically challenged people in bringing them to the polling station s from the main gate for casting their vote.

In this connection, Vijayawada DCP Sri Appala Naidu, IPS presented certificates on 16th April, 2019 and addressed the students by appreciating them. He also expressed that it is a rare opportunity for serving the nation in the form of voluntary service.

The Election Commission of India paid remuneration of Rs.1200/- for the two day election committee. ACP Mr. Sudhakar and Circle Inspector II Town Police Station also participated.

ఈనాడు
epaper.eenadu.net

# ఎన్నికల్లో విద్యార్థుల సేవలు భేష్

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ప్రజాస్వామ్య దేశంలో పాలించే నాయకులను ఎన్నుకునే మహత్తర కార్యక్రమం ఎన్నికలని, ఆ ఎన్నికల్లో విధులు నిర్వహించడం మహా అదృష్టమని ఏసీపీ వెంకట అప్పలనాయుడు అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో పోలీసులకు సమానంగా పని చేసిన విద్యార్థులకు నగర పోలీస్ కమిషనర్ ద్వారకా తిరుమలరావు అభినందనలు తెలుపుతూ, వారి సేవలకు గుర్తింపుగా ధ్రువీకరణ పత్రాలు అందించాలని సూచించిన నేపథ్యంలో.. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో



విద్యార్థికి ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఏసీపీ అప్పలనాయుడు

యూనిఫాం లేని పోలీసు మాదిరిగా విద్యార్థులు విధులు నిర్వహించారని కొనియాడారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంతో సేవలు అందించారని ప్రశంసించారు. సమాజంలో ఒక పౌరుడిగా ఏమీ ఆశించకుండా నిబద్ధతతో సేవ చేస్తే ఎంతో ఆత్మసంతృప్తి కలుగుతుందని చెప్పారు. సామాజిక స్పృహతో నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ఎన్నికల్లో విధులు నిర్వహించిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. పశ్చిమ మండల ఏసీపీ సుధాకర్, టూటౌన్ సీఐ మొహ్మద్ ఉమర్, ఎస్సైలు సుబ్రహ్మణ్యం, పద్మిని, కేబీఎన్ కళాశాల కో-ఆర్డినేటర్ పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

Date : 17/04/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA WEST ) PageNo : Page 02

# NEWSPAPER CLIPPINGS

## యువత సామాజిక బాధ్యతను గుర్తించాలి

**● విజయవాడ డీసీపీ (లాఅండ్ ఆర్డర్) సీహెచ్ అప్పల నాయుడు**

**వన్‌టౌన్, ఏప్రిల్ 16 (ప్రభన్యూస్) :**యువత సామాజిక బాధ్యతలను గుర్తించినప్పుడే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని విజయవాడ డీసిపి (లా అండ్ ఆర్డర్) సిహెచ్. వెంకట అప్పలనాయుడు అన్నారు. పాతబస్తీలోని కేబియన్ కళాశాల జాతీయ సేవా పథకం విద్యార్థులు ఇటీవల ఎన్నికల్లో బూత్‌ల వద్ద వాలంటీర్లుగా విధులు నిర్వర్తించారు. వారిని ప్రత్యేకంగా అభినందించేందుకు డిసిపి కళాశాలకు విచ్చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజాన్ని గమనిస్తూ ముందుకు సాగాలన్నారు. జాతీయ సేవా పథకం విద్యార్థులను విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు దోహదపడుతుందన్నారు. ఎన్నికల సమయంలో విద్యార్థులు సేవలందించటం అభినందనీయమన్నారు. ఇదే సేవా స్ఫూర్తిని కొనసాగించి మున్ముందు అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసు శాఖ పక్షాన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు వివరించారు. ఏసీపీ సుధాకర్ మాట్లాడుతూ పోలీసు శాఖ విద్యార్థుల భాగస్వామ్యంతో ఇటీవల ఎన్నికల్లో కొన్ని సేవలందించే విధంగా పోలీస్ కమీషనర్ ఆదేశాలు జారీ చేసారని వివరించారు. ఇందుకు కొన్ని ప్రత్యేక ఏర్పాట్లను కూడా చేసినట్లు తెలిపారు. అందులో విద్యార్థులు చక్కగా సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సిఐ ఉమర్ ఖాన్, ఎన్ఎస్ఎస్ పీవో పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీపీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు

విజయవాడ ఆంధ్రప్రభ
Wed, 17 April 2019
https://epaper.prabhanews.com/c/38588632

## సామాజిక బాధ్యతలను యువత గుర్తెరగాలి

**» డీసీపీ (లా అండ్ ఆర్డర్) సీహెచ్ వెంకట అప్పలనాయుడు**

**వన్‌టౌన్, ఏప్రిల్ 16:** సామాజిక బాధ్యతలను యువత గుర్తించినప్పుడే సమాజంలో ఉన్నతస్థాయికి ఎదుగుతారని విజయవాడ డీసీపీ (లా అండ్ ఆర్డర్) సీహెచ్ వెంకట అప్పలనాయుడు అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల సేవా పథకం విద్యార్థులు ఇటీవల ఎన్నికల్లో బూత్‌ల వద్ద వలంటీర్లుగా పనిచేశారు. వారి అభినందన కార్యక్రమం కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజాన్ని గమనిస్తూ ముందుకు సాగాలన్నారు. జాతీయ సేవాపథకంలో విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో



మాట్లాడుతున్న వెంకట అప్పల నాయుడు

భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ఎన్నికల్లో వలంటీర్లుగా పనిచేసి చక్కని సేవలందించారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. పోలీసుశాఖ పక్షాన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని ఆయన తెలిపారు. ఏసీపీ సుధాకర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాలతో పోలీసుశాఖ. విద్యార్థుల భాగస్వామ్యంతో ఎన్నికల్లో సేవలందించే విధంగా కొన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సీఐ ఉమర్‌ఖాన్, ఎన్ఎస్ఎస్ పీవో పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
Wed, 17 April 2019
https://epaper.andhrajyothy.com/c/38588913

## సామాజిక బాధ్యతలను గుర్తించాలి

యువత సామాజిక బాధ్యతలను గుర్తించినప్పుడే సమాజంలో ఉన్నతస్థాయికి ఎదుగుతారని విజయవాడ డి.సి.పి. (లా అండ్ ఆర్డర్) సి.హెచ్. వెంకట అప్పలనాయుడు అన్నారు. కె.బి.ఎన్. కళాశాల జాతీయ సేవా పథకం విద్యార్థులు ఇటీవల ఎన్నికల్లో బూత్‌ల వద్ద వాలంటీర్లుగా పనిచేశారు. వారి అభినందన కార్యక్రమం కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సి.హెచ్. అప్పలనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు సమాజాన్ని గమనిస్తూ ముందుకు సాగాలన్నారు. జాతీయ సేవా పథకం విద్యార్థులు విద్యతో పాటుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావటం అభినందనీయమన్నారు. ఎన్నికల్లో వాలంటీర్లుగా పనిచేసి చక్కని సేవలందించారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. పోలీసు శాఖ పక్షాన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు వివరించారు. ఏ.సి.పి. సుధాకర్ మాట్లాడుతూ పోలీసు శాఖ విద్యార్థులు భాగస్వామ్యంతో ఇటీవల ఎన్నికల్లో కొన్ని సేవలందించే విధంగా పోలీస్ కమిషనర్ ఆదేశాలతో కొన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అందులో విద్యార్థులు చక్కగా సేవలందించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సి.ఐ. ఉమర్‌ఖాన్, ఎన్ఎస్ఎస్ పి.వో. పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిసిపి వెంకటప్పలనాయుడు

ప్రజాశక్తి విజయవాడ
Wed, 17 April 2019
epaper.prajasakti.com/c/38588289

## యువత సామాజిక బాధ్యతలను గుర్తించాలి

### డీసీపీ వెంకట అప్పలనాయుడు

**విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్):** యువత సామాజిక బాధ్యతలను గుర్తించినప్పుడే సమాజంలో ఉన్నతస్థాయికి ఎదుగుతారని విజయవాడ లా అండ్ అర్డర్ డీసీపీ వెంకట అప్పలనాయుడు అన్నారు. కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పథకం విద్యార్థులు ఇటీవల ఎన్నికల్లో బూత్‌ల వద్ద వాలంటీర్లుగా పని చేశారు. వారి అభినందన కార్యక్రమం కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ అప్పలనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు సమాజాన్ని గమనిస్తూ ముందుకు సాగాలన్నారు. జాతీయ సేవా పథకం విద్యార్థులు విద్యతో పాటుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావటం అభినందనీయమన్నారు. ఎన్నికల్లో వాలంటీర్లుగా పని చేసి చక్కని సేవలందించారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని కార్యక్రమల్లో భాగస్వాములు కావాలని సూచించారు. పోలీసుశాఖ పక్షాన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు వివరించారు. వెస్ట్ ఏసీపీ సుధాకర్ మాట్లాడుతూ పోలీసుశాఖ



విద్యార్థులు భాగస్వామ్యంతో ఇటీవల ఎన్నికల్లో కొన్ని సేవలందించే విధంగా పోలీస్ కమిషనర్ ఆదేశాలతో కొన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అందులో విద్యార్థులు చక్కగా సేవలందించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సీఐ ఉమర్, ఎన్ఎస్ఎస్ పీవో పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

VISALANDRA